# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నందిగామ సెప్టెంబర్ 11 (వార్త ప్రభ):**– మండల పరిధిలోని పెద్దవరం గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన మార్కపూడి యేసు కుటుంబానికి కంపాషన్ కమ్యూనిటీ ఆఫ్ సర్వీసెస్ పెద్దవరం వారు 4000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఉలువల పూడి నరేంద్ర,సభ్యులు ప్రవీణ్, పెద్దిరాజు,రామారావు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుని ఆశీస్సులతోనే ఏదైనా సాధ్యం

**– పట్టణ టిడిపి అధ్యక్షుడు మర్రిబోయిన వెంకటేశ్వరరావు**



**విస్సన్నపేట సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో నూజివీడు రోడ్డులో బంకు సెంటర్( బొడ్డు ముత్తయ్య వీధి) లో నవరాత్రులకు 15 సంవత్సరాలుగా వినాయక విగ్రహాలను అందిస్తున్నట్లు పట్టణ టిడిపి అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు) దంపతులు మీడియా సమావేశంలో తెలియజేశారు. తాము నివాసం ఉండే వీధికి ప్రస్తుతం గణనాధుని విగ్రహ ప్రతిమ ఏర్పాటుచేసిన చెరుకు వారి వీధికి రెండువైపులా మూడు బజార్ల ముక్కోణం కావడంతో కూడలి నందు పూజలు నిర్వహించేందుకు 15 సంవత్సరాలుగా తాను ప్రతి సంవత్సరం విగ్రహం తొలి పూజతో అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సంవత్సరం 22 వేల రూపాయలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాధుని విగ్రహ తయారీకి ఖర్చు అయినట్లు ఆయన తెలిపారు. ప్రజల బలమే దైవ బలంగా ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల ఆశీస్సులు దైవ ఆశీస్సులుగా నమ్మి ముందుకు వెళ్లాలన్నారు. ఫలితం ఆశించకుండా ముందుకు వెళ్లే వారందరికీ ఆ దేవుడు సర్వకాల సర్వ వ్యవస్థలందు ప్రత్యక్షంగా పరోక్షంగా మహాథల, రసాదల, థలథల పాతాళ భవ భీమ అథల విథల సుథల మహాథల రుద్రాయ అంశాలతో మనల్ని వెన్నంటి దేవదేవుడు కాపాడుతాడని నమ్మకంతో మనమందరం ఉండాలన్నారు. పైన ఉన్న దేవుడు దీవెనలు భూమిపై ఉన్న ప్రజానీకం ఆశీస్సులతోనే నాయకుడు ఎవరైనా ప్రజా ప్రతినిధిగా సువర్ణపాలన అందించగలరన్నారు.

# నివాళులర్పించిన తిరువూరు వైసిపి ఇన్చార్జి నల్లగట్ల



**విస్సన్నపేట సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని కళకళ గ్రామానికి చెందిన అఖిల భారతీయ మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు రాజు బోయిన వెంకటేశ్వర్లు సతీమణి పద్మ దశదిన కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్ ఐ నాంచారయ్య ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కే నాగభూషణం మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ కోర్టు**

I.A. No. 922/2023
In
A.S. No. 114/2023

Between :-
**ధనేకుల శేషగిరిరావు**
**... పిటీషనర్/అప్పిలెంట్**
And
**ధనేకుల కోటేశ్వరమ్మ** (Died)
**ధనేకుల ఇంద్రాణి మరియు ఇతరులు**
**... రెస్పాండెంట్స్/రెస్పాండెంట్లు**

To
R3 : **ధనేకుల రాజేష్,**
S/o. **లేటు పుల్లారావు,**
D.No. 65-2-3, 2nd Floor,
**ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రక్కనందు,** N.T.R. **సర్కిల్, పటమట,**
**విజయవాడ – 7**

**పై నెంబరు పిటీషన్ నందు మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 20-09-2024నకు వాయిదా యిచ్చియున్నారు. కావున తమరు ది. 20-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని, లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియపరచడమైనది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.**

**(కోర్టు వారి ఉత్తర్వుతో)**
**ఇట్లు**
KOTA RAMA KRISHNA,
B.Com., M.L.,
Advocate
D.No. 14-20-26, 1st Floor,
Beside Sub-Registrar Office,
Gandhinagar,
Vijayawada-520003.
Cell : 9440331239
**విజయవాడ**
**ది. 10-09-2024**


# గణేశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి:- పెద్ద భాస్కర్ రావు.

**కూకట్ వల్లి, సెప్టెంబర్11 (వార్తాప్రభ):** ఆది దేవుడైన గణేశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు అన్నారు. కూకట్ వల్లి డివిజన్ పరిధిలోని రామారావునగర్ లో శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని ఆయన సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివపుత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు గుండ్లకొండ నాగరాజు, గుండ్లకొండ మద్దిలేటి,కె యం వెంకటరాముడు,పేట పెద్దయ్య, పూలకుంట కదిరప్ప, గుండ్లకొండ నాగన్న, గుండ్లకొండ బాలు, గుండ్లకొండ మహేందర్, కె యం రాఘవేంద్ర, జి మధు, పి పురుషోత్తం, జి మధుసూదన్, పి అరుణ్, భక్తులు నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యమంలా మొక్కలు నాటండి

**– చెట్లు ప్రజలకు జీవనాడి.. మొక్కలు పెంచడం అందరి బాధ్యత**

**– ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి**




**గాజువాక( విశాఖపట్నం): సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** చెట్ల ద్వారానే ప్రాణవాయువైన అక్సిజన్ లభిస్తుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటడాన్ని ఉద్యమంలా చేపట్టాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు న్యూట్రిషన్ మంత్




సందర్భంగా పాఠశాల విద్యార్థులచే మొక్కలు నాటించే బృహత్తర కార్యక్రమాలు లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ పే కింద సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి నేతృత్వంలో కూర్మన్నపాలెంలోని బ్రిందవన్ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మొక్కలను పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి విద్యార్థులచే పాఠశాల ఆవరణలో నాటించారు. ఈ సందర్భంగా ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ మొక్కలు పెంచడం భావితారాలకు మనం ఇచ్చే గొప్ప సంపదని, ప్రతి మొక్క ఎన్నో ప్రయోజనాలు అందిస్తుందని తెలిపారు. కాలుష్యాన్ని నివారించాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవడానికి చెట్ల పెంపకమే ఏకైక మార్గమని, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని లీలారాణి కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

**అనంతపురం: సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందన్నారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

# వరద బాధితులకు సహాయం అందించిన ఏపీ టాక్సీ యూనియన్



**నందిగామ సెప్టెంబర్ 11 (వార్త ప్రభ):–** విజయవాడ వాంబే కాలనీ, కంతేరు వైయస్సార్ కాలనీ, సింగ్ నగర్లలోని 250 మంది వరద బాధిత కుటుంబాలకు కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి పెద్ద మనసు చాటుకున్నారు ఆంధ్రప్రదేశ్ టాక్సీ యూనియన్ నాయకులు. బుధవారం యూనియన్ తరపున తరపున వరద బాధితుల సహాయార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రైవర్ కం ఓనర్స్ సహోదరులు అందరి నుండి విరాళాలు సేకరించి నందిగామకు చెందిన యూనియన్ నాయకులు స్వయంగా వెళ్లి విజయవాడ వరద బాధితులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టాక్సీ యూనియన్ సంఘం నాయకులు జాయింట్ సెక్రెటరీ రామారావు, నాగ వవరప్రసాద్, ఫణికృష్ణ, నాగమల్లేశ్వరరావు,బి రాజు యాకోబు,ఖాదర్ వలీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పర్యటన

**■ వరద బాధితులకు అండగా ఉంటాం ■ ప్రజలకు నిత్యావసర సరుకులు ■ నీట మునిగిన పంటల పరిశీలన ■ నష్టపోయిన అందరినీ ఆదుకుంటాం ■ ఏపీలో కృష్ణా నదికి ఎన్నడూ రానంత వరద.. ■ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**వీరులపాడు : సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**వీరులపాడు మండలంలో అల్లూరు, పెద్దాపురం,జుజ్జూరు,వెల్లంకి గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేశారు. ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. దశాబ్దాల కాలంలో ఇటువంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు కార్యదక్షత వల్లే నేడు ముంపు బాధితులు ఈ విపత్తు నుంచి గట్టెక్కారని తంగిరాల సౌమ్య అన్నారు. అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు వరద సహాయక చర్యల్లోనే ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పది రోజుల పాటు కలెక్టరేట్లోనే ఉండి వరద సహాయక చర్యలపై పర్యవేక్షించారన్నారు. వరదల వల్ల అపార నష్టం సంభవించిందన్నారు. లక్షలాది ఇళ్లు నీట మునిగాయని.. మొత్తం వరదల్లో లక్షల మంది ఇబ్బందులు పడ్డారన్నారు. పంటలు,రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని సౌమ్య పేర్కొన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ కొనసాగుతోందని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతు, బాధితులకు కూటమి ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ హాల్లో నల్ల కండువాతో కార్పొరేటర్ నిరసన!!

**నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి**

***20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్***



**పెద్దవల్లి/ రామగుండం: సెప్టెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నల్ల కండువాతో కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ నిరసన తెలిపారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ, స్ట్రీట్ లైట్స్, తాగునీటి సరఫరా తదితర సమస్యలపై గళమెత్తారు. మరణించిన మాజీ ఎమ్మెల్యే మాలెం మల్లేశం విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రజా ప్రతినిధులకు సమస్యలు తలెత్తుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ సొసైటీ అవకతవకలపై పలు ప్రశ్నలు స్పందించారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిది

**–డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్**



**నిజాంపేట్ సెప్టెంబర్ 11 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన ఎస్. ఈశ్వర్ రెడ్డి నిరుపేద కుటుంబం అతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు చికిత్స నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లక్ష రూపాయల ఎల్.ఓ.సి. ని మంజూరు చెయ్యించి కుటుంబ సభ్యులుకు చేయూతనందించారు. ఈ సంధర్భంగా ఎల్.ఓ.సి.ని బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కే.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (వార్తాప్రభ) :** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో టెంపుల్ స్ట్రీట్ యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పినటువంటి వినాయక మండపం వద్ద, వారి ఆహ్వానం మేరకు, బుధవారం ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు ఉత్తేజ్,సోను,సునీల్ పాండే,సూరి,సుమో తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ డిగ్రీ కళాశాలలో గణేష్ నిమజ్జనం వేడుకలు...




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (వార్తాప్రభ) :** చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో వినాయక ఉత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల మట్టి ప్రతిమలను తయారు చేసి ఐదవ రోజు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వినాయక లడ్డు వేలం పాట.18, 000 రూపాయల వేలం పలికింది. ఈ సందర్భంగా కళాశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరిస్తూ వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి.రమేష్ బాబు, ఎన్. వెంకట్ రెడ్డి, సి.హెచ్ గోవిందరెడ్డి కె. రామకృష్ణ , ఎన్. నల్లా జై శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మేనకా పాటిల్ ,అధ్యాపక బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవ రోజు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**నందిగామ సెప్టెంబరు 11 (వార్త ప్రభ):–** బార్ కౌన్సిల్ సభ్యుడైన యరగని వీరబాబు పై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కోర్టు భవనాల ప్రాంగణంలో రెండోరోజు నిరసన తెలియచేసి విధులను బహిష్కరించారు. మండల పరిధిలోని కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వీరబాబు పై ఇంటిలోకి ప్రవేశించి అసభ్య పదజాలంలో దూషించడమే కాకుండా తీవ్రంగా గాయపరిచి భయభ్రాంతికి గురి చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా న్యాయవాదులు తెలిపారు. పైశాచికంగా దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.



## విజయ డైరీ పునరుద్ధించడానికి విరాళాలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 11(వార్తాప్రభ)**విజయవాడ లో ఇటీవల వచ్చిన తుపాన్ వరదల వల్ల కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీ ముంపునకు గురై అపార నష్టం వాటిల్లిన ఫ్యాక్టరీని పునరుద్ధరించు నిమిత్తం తిరువూరు క్లస్టర్ పరిధిలోని చిట్యాల సొసైటీ తరపున మరియు హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వీరవల్లి సొసైటీ తరపున రూ. 50,000 /- చెక్కులను ప్రాజెక్టు కామధేను, వీరవల్లి నందు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు కి అందించారు. దూర దృష్టి తో అతి తక్కువ సమయంలో వీరవల్లిలో కామధేను ఫ్యాక్టరీ నిర్మించటం వలన నేడు ఆ ఫ్యాక్టరీ కృష్ణా మిల్క్ యూనియన్ కు సంజీవిని గా మారిందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు ని అభినందించారు. ఛైర్మన్ సారథ్యంలో విజయవాడ ఫ్యాక్టరీ అతిత్వరలో పునః ప్రారంభం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కొల్లి ఈశ్వర బాబు, సంఘ అధ్యక్షులు శ్రీమతి బి. సుశీల, కె. నిరంజన్ రావు మరియు క్లస్టర్ మేనేజర్స్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు




**జి.కొండూరు సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామాలలో రోజువారి సూపర్ శానిటేషన్ పనుల్లో భాగంగా మండలంలోని గంగినేనిపాలెం, గడ్డమణుగు, కుంటముక్కల గ్రామాలలో ఆ గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో, కార్యదర్శి డి.రామకృష్ణ పర్యవేక్షణలో శానిటేషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామాలలో మురుగు కాలువలపై బ్లీచింగ్ చల్లించడం, దోమల మందు పిచికారీ చేయించడం వంటి పనులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పారిశుధ్య సమస్య తలెత్తడంతో ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. ఫొటోస్ :గంగినేనిపాలెం, గడ్డమణుగు, కుంటముక్కల గ్రామాలలో జరుగుతున్న పరిశుద్ధ పనులు

## ఎస్ పి ఎ ఎమ్ ఐటిఐ లో సీట్ల ప్రవేశము



**పెడన సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్ పి ఏ ఎమ్ ఐ టీ ఐ ముదినేపల్లి నందు గవర్నమెంట్‌వారి ఉత్తర్వుల ప్రకారం ఐ టీ ఐ ల లో మిగిలిన సీట్లకు ప్రవేశములు జరుగుచున్నవని కాలేజీ ప్రిన్సిపాల్ కూనపరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఏలూరు జిల్లాలో ఉన్న ఐ.టి.ఐ లలో అత్యుత్తమ ప్రమాణాలతో డిజిటల్ వర్క్ షాప్ లు ఆధునిక పరికరములతో శిక్షణ ఇస్తూ ప్రస్తుత సాంకేతిక సమాజంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానము కలిగించవలెను. ఈ ఉద్దేశముతో 50 సరి కొత్త కంప్యూటర్స్ తో శిక్షణ ఇస్తున్నహా ఐ టీ ఐ ల లో ఎస్ పి ఏ ఎమ్ ఐ టీ ఐ ప్రథమ స్థానంలో ఉన్నది. ప్రవేశం పొందాలని ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా తల్లిదండ్రులతో పాటు మా ఐ టీ ఐ ను సందర్శించి ప్రవేశము పొందగలరు. ఉమ్మడి కృష్ణాజిల్లా మరియు ఏలూరు జిల్లాలో లోనే డి జి ఈ అండ్ టి సెంట్రల్ గవర్నమెంట్ వారిచే ఉత్తమ గ్రేడింగ్ పొందిన సంస్థ.

**ఐటిఐ లో గల ట్రేడ్స్ : ఎలక్ట్రీషియన్ ఫిట్టర్.**

మెకానిక్ డీజిల్. మా ఐటిఐ నందు శిక్షణ తరగతులకు అత్యాధునిక నైపుణ్యత కలిగిన (క్వాలిఫైడ్) అధ్యాపకులు మరియు అధ్యాపకురాలు లతో మెరుగైన శిక్షణ ఇవ్వబడును. రాయితీతో కూడిన బస్సు పాసు మరియు ట్రైన్ పాస్ కలదు. దూరపు విద్యార్థులకుహా ప్రభుత్వం హాస్టల్ నందు ఉచిత భోజనం మరియు వసతి కల్పించబడును. శిక్షణ పూర్తి అయిన తదుపరి తప్పనిసరిగా ఉద్యోగం కల్పించబడును. ప్రవేశము పొందుటకు చివరి తేదీ ఈనెల 23 వరకు.అతి తక్కువ సీట్లు ఉన్నాయి కనుక ఆసక్తి గల అభ్యర్థులుహా క్రింది నెంబర్లనుహా సంప్రదించవలెను. 9000620922 ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత వాసులు వినియోగించుకోవాలని కూనపరెడ్డి కోరారు

**మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ కోర్టు**
A.S. No. 114/2023
Between :-
**ధనేకుల శేషగిరిరావు ... అప్పిలెంట్**
And
**ధనేకుల కోటేశ్వరమ్మ** (Died)
**ధనేకుల ఇంద్రాణి మరియు ఇతరులు**
**... రెస్పాండెంట్స్**
To
**ధనేకుల రాజేష్,** S/o. **లేటు పుల్లారావు,**
D.No. 65-2-3, 2nd Floor,
**ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రక్కసందు,** N.T.R. **సర్కిల్, పటమట,**
**విజయవాడ - 7**
**పై అప్పీల్ నందు మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 20-09-2024నకు వాయిదా యిచ్చి యున్నారు. కావున తమరు పై కోర్టు వారి యెదుట ది.20-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును. కావున తెలియపరచడమైనది.**
**(కోర్టు వారి ఉత్తర్వుతో)**
**ఇట్లు**
KOTA RAMA KRISHNA,
B.Com., M.L.,
Advocate
D.No. 14-20-26, 1st Floor,
Beside Sub-Registrar Office,
Gandhinagar,
Vijayawada-520003.
Cell : 9440331239
**విజయవాడ**
**ది. 10-09-2024**



## శోభాయమానంగా గణనాధుల నిమజ్జన యాత్ర

**కనిగిరి సెప్టెంబర్ 11 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో గణేష్ శోభాయయాత్రతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. స్థానికంగా భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనడంతో బుధవారం గణనాధుల నిమజ్జన కార్యక్రమంలో సందడి వాతావరణం నెలకొంది. బ్యాండ్ మేళ తాళాలతో, బాణసంచా ధ్వనులతో గణనాథులు భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి బయలుదేరారు. గణనాధుల శోభాయ యాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామ యువకులు పెద్దగా కేరింతలతో , ఉత్సాహంతో గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నారు.పామూరు సీఐ భీమా నాయక్ వినాయక విగ్రహాల మండపాల వద్దకు వెళ్లి నిర్వహకులతో నిమజ్జనానికి త్వరగా బయలుదేరాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం ఆద్యంతం ఏర్పాట్లను సీఐ భీమా నాయక్, పోలీస్ సిబ్బంది, పామూరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించారు.

## జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం



**విజయవాడ సెంట్రల్, సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈస్ట్ గోదావరి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు రాయుడు బాబ్జి, శివ నాయుడు, మాధవ గౌడ్ , వెంకటరాజు, పంపాలా సతీష్ మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో మరియు వారితోపాటు ఎన్టీఆర్ జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు నున్నా గణేష్, విజయవాడ సిటీ అధ్యక్షుడు కావూరి కృష్ణ 15 వందల మందికి ఐదు కేజీలు బియ్యం , పాలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్ చొప్పున తీసుకురావడం జరిగింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో 30 వ డివిజన్ ప్రాంతంలో రామకృష్ణాపురం బుడమేరు సైడు ఆనుకొని ఉన్న ఇల్లు మునిగి ఉండగా వారిని సురక్షిత ప్రాంతంగా ముత్యాలంపాడు లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వాసితులుగా ఉంటున్న వారికి 450 మందికి మరియు రామకృష్ణాపురం రెండవ వీధి , మూడో వీధి, నాలుగవ వీధిలో నివసిస్తున్న ముంపు బాధితులకు 1050 మందికి నిత్యవసర సరుకులు డోర్ టు డోర్ విజయవాడ సిటీ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యక్షుడు గరిమెళ్ళ చిన్నా వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ఇలాంటి విపత్తుల సమయంలో అందరూ కూడా అన్ని అభిమాన సంఘాలు వారికి తోచిన సహాయం అందించాలని, వరద బాధితులను కాపాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన యువత గరిమెళ్ళ సాయి తేజ,లక్కిశెట్టి కనకారావు , గొర్రెల అశోక్, గొర్రెల సతీష్, వేపాడ వెంకటరమణ, కొండూరి శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు దిల్ ఫికర్ అలీ, గరిమెళ్ళ రాధిక, నాగమణి, సుబ్బలక్ష్మి ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గణనాధునకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర వెంకటేష్ గౌడ్ దంపతులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ ) :**గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గననాథుడికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర వెంకటేష్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ క్రాస్ రోడ్,బాలాజీ నగర్ లో తాండ్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గననాథుడి దయ కృప ప్రజలపై ఉండాలని ప్రజలు తలపెట్టిన పనులకు ఎటువంటి విఘ్నాలు కలుగకుండా పూర్తి కావాలని విగ్నేశ్వరుడిని కోరుకున్నట్లు తెలపారు.ప్రజలు సుఖసంతోసాలతో ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు మహేందర్ ముదిరాజ్,శీను ముదిరాజ్,రామ్ చందర్ గౌడ్,విజయ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,శీను గౌడ్,సాయి గౌడ్,శంకర్ గౌడ్,కుమార్ ముదిరాజ్,క్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన గాంధీ ఏం.ఎల్.ఏ.పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి.

### బిఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ డిమాండ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వాల్సిన పదవిని పార్టీ మారి అధికార పార్టీ కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడికి ఇవ్వడం అన్యాయమన్నారు. అరికెపూడి గాంధీకి సిగ్గు ఉంటే రాజీనామా చేసి గెలిచి పదవిని తీసుకోవాలని సవాల్ విసిరారు.తాను పార్టీ మారలేనని అంటూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ కండువా కప్పుకుంది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సవట రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించిన పాపానికి వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు శేరిలింగంపల్లిలో భారాసను గెలిపిస్తే తానే గెలిచినట్లుగా బిల్డప్ ఇస్తూ ఇప్పుడు నిజాన్ని అబద్ధం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. తాను ప్రతిపక్షంలోనే ఉన్నానని చెప్పడంపై తీవ్ర స్థాయిలో రవీందర్ యాదవ్ మండిపడ్డారు.కాంగ్రెస్ కండువా కప్పుకుంది నీవు కాదా అరికెపూడి గాంధీ అని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా నీ నోటితో నువ్వు చెప్పింది కూడా అవాస్తవమేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ లోకి వెళ్తున్నానని ప్రకటించింది కూడా నువ్వు కాదా ..? అరికెపూడి గాంధీ అని నిలదీశారు.అరికెపూడి గాంధీ ఇన్నాళ్లు ప్రజలను మోసం చేస్తూ వచ్చారని,ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారని వెల్లడించారు.అరికెపూడి గాంధీ వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అరికెపూడి గాంధీపై భారాస పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. శేరిలింగంపల్లి ప్రజలకు అండగా భారాస ఉంటుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఊసరవిల్లి లాంటి అరికెపూడి గాంధీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## శేరిలింగంపల్లిలో అత్యధిక మెంబర్ షిప్ నమోదు కావాలి

**- శేరిలింగంపల్లి బి.జె.పి.నాయకత్వం మీద నాకు ఆ నమ్మకం ఉంది**

**- కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో గల ఎస్ఆర్ కన్వెక్షన్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత పర్వం బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు ఓ ప్రజాప్రతినిదిగా మారి గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేపించాలని అన్ని అన్నారు.దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీ నే నని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాధ్యత మీ అందరి పై ఉందన్నారు.తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన,నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ.దీనిని మరింత ముందుకు తీసుకుపోవాలంటే మోదీగారికి 400 సీట్లు ఇద్దామని కోరుకున్నాం కానీ.ఎక్కడో దారితప్పింది అని ప్రజలు అనుకుంటున్నారు. నెహ్రూ తరువాత మూడవసారి ప్రధాని అయిన వ్యక్తి నరేంద్రమోదీ,అధికాంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. బీజేపి లక్ష్యం పెట్టుకున్న 50 లక్షల సభ్యత్వం కావాలంటే ప్రతి ఇంటికి వెళ్ళాలని కోరుకుంటున్నా.నాయకుల సామర్థ్యం నాకు తెలుసు తెలంగాణలో అత్యధిక సభ్యత్వ నమోదు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,మాజీ కార్పొరేటర్లు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్,బీజేమైం,యువ మోర్చా,మహిళా మోర్చా,కిసాన్ మోర్చా,ఎస్సీ మోర్చా,ఎస్టి మోర్చా,మైనారిటీ మోర్చా నాయకులు,మహిళా,కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ డి.శ్రీను చూపిన సామాజిక సేవా స్ఫూర్తి అమోఘాం

### -ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు వెల్లడి



**విజయవాడ సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**గత పది రోజులుగా వరద బాధిత ప్రాంతాలలో విస్తృతంగా సందర్శించి బాధితులకు ప్రతి రోజు వేల సంఖ్య లో ఆహారపు పొట్లాలు, రొట్టెలు, మంచినీరు, మరియు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ నిర్విరామ సేవలందిస్తున్న డెమొక్రటిక్ పి.ఆర్.టి యు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు మరియు ఉపాధ్యాయ సేవాదళ్ వ్యవస్థాపకుడు డాక్టర్ డి.శ్రీను చూపిన సామాజిక సేవా స్ఫూర్తి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ గత వారం రోజులుగా మా సంఘం పక్షాన ఉపాధ్యాయ మిత్రులతో కలిసి చేసిన సేవలకు ప్రభుత్వం తరఫున గుర్తింపు వచ్చి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించటం సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యా సామాజిక సేవా కార్యక్రమాల ను విస్తృతంగా నిర్వహించి సమాజంలో మా వంతు పాత్రను నిర్వహిస్తామని అన్నారు. సేవా కార్యక్రమా లకు సహకరించిన ప్రతి కార్యకర్తకు పేరు పేరునా కృతజ్ఞతలు ఈ కార్యక్రమం లో శారద రామకృష్ణ విద్యాలయ ఉపాధ్యాయులు సాయిరాం ప్రసాద్, డెమోక్రటిక్ పి.ఆర్.టి.యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు ..

## పీ.ఏ.సీ. ఛైర్మన్ గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే గాంధీ ధన్యవాదాలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11: (వార్తాప్రభ):**ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ ( పి ఏ సి ) గా నియమితులైన శుభసందర్బంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన పి ఏ సి ఛైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి ఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ని అభినందించారు. కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా పి ఏ సి ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు పి ఏ సి ఛైర్మన్ అవకాశం కలిపించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి,ఐటీ,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాను అని పీ.ఏ.సీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.నా పై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్థానని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,పృథ్వి గాంధీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే కుల గణన చేయాలి

### - ఉప్పరి శేఖర్ నగర డిమాండ్

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):** రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. కుల గణనను మూడు నెలల్లో నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేయడాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, తెలంగాణ సగర సంగం రాష్ట్ర కమిటీగా స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతుల శ్రీనివాస్ గౌడ్ కృషి అభినందనీయమని శేఖర్ సగర అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనవుతున్న అనేక కులాల ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాట మారుస్తూ కాలయాపన చేస్తూ బీసీల ను ఓట్ల కోసమే వాడుకుంటూ వదిలేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇక బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే రోజులు ఆసన్నమవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం 42% బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత ని స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం మొండి వైఖరిని వేడి హైకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా విధానాలను మార్చుకొని దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించడానికి బీసీలంతా ఏకమవడం ఖాయమని అన్నారు.



## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు!!

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్ బాబును గోదావరిఖని కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో మంత్రిని కలిశారు ధీటి బాలరాజు, కటుకు ధనుంజయ్, అరగంట కృష్ణ, జనగాం శ్రీనివాస్ గౌడ్.



# మృతి చెందిన పత్రికా సంపాదకులకు ఎడిటర్స్ అసోసియేషన్ ఘన నివాళి

**కాకినాడ,సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ ఇటీవల మృతి చెందిన అభయ్ దినపత్రిక ఎడిటర్ యలమంచిలి శ్రీనివాసరావు, జీ.ఎస్.బి వార్త దినపత్రిక ఎడిటర్ గునిపే సుబ్బలక్ష్మి, విశ్వం వాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఖండవల్లి రాజా ఇటీవల కాలంలో ఆకస్మిక మృతి చెందడంతో వారి పట్ల సంతాప సభను బుధవారం కాకినాడ ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి వారి ఆత్మకు శాంతి కలగాలని ఎడిటర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. 25సంవత్సరాలుగా అభయ్ దినపత్రిక ఎడిటర్ యలమంచిలి శ్రీనివాసరావుతో తనకున్న పరిచయాన్ని,అనుభవాలను గుర్తుచేసుకున్నారు.అందరూ కోరుకున్నట్టుగా పూర్తిగా కోలుకుని మరల మృతువాడిలోకి వెళ్లిపోయిన వైఎస్ మృతి ఎడిటర్స్ అసోసియేషన్ కు తీరని లోటు అని ప్రశ్నించే హక్కు జనసేన ఎడిటర్ పాలిక వేణుబాబు అన్నారు. వైఎస్ కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించాలని బ్రహ్మాస్త్రం ఎడిటర్ వివిఎన్ ప్రకాష్ తెలియజేశారు.ఆపదలో ఉన్న ఎడిటర్స్ అందరికీ ఎడిటర్స్ అసోసియేషన్ ఎంతో ఉపయోగపడాలని,ఎడిటర్స్ అసోసియేషన్ తోడ్పాటు వైఎస్ కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆంధ్ర ధ్వని ఎడిటర్ వాసంశెట్టి శ్రీనివాస్ తెలిపారు.ఎడిటర్స్ అసోసియేషన్ ఆపదలో ఉన్న ఎడిటర్స్ ను ఆదుకోవాలని,



కలిసికట్టుగా భవిష్యత్తులో నడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని విశ్వంవాయిస్ దినపత్రిక ఎడిటర్ ఖండవల్లి జాన్ సునీల్ కుమార్ కోరారు. వైఎస్, గునిపే సుబ్బలక్ష్మి,రాజా మనమధ్య లేకపోయినా వారిని ఎప్పటికీ స్మరించుకుంటూనే ఉంటామన్నారు.ఎడిటర్స్ అసోసియేషన్ నెలకొల్పిన తర్వాత ఎడిటర్స్ అందర్నీ ఒకే తాటి మీదికి తీసుకొచ్చామని, గతంలో ఎవరికి మాదిరి వారే ఉండేవారని కానీ ఎడిటర్ అసోసియేషన్ మొదలుపెట్టిన తర్వాత అందరి ఏకాభిప్రాయంతో ముందుకు నడవడం జరుగుతుందని, అభయ్ దినపత్రిక ఎడిటర్,గునిపే సుబ్బలక్ష్మి,ఖండవల్లి రాజా లు మన మధ్యన లేకపోవడం ఎడిటర్స్ అసోసియేషన్ కు తీరని లోటని తూర్పువాణి దినపత్రిక ఎడిటర్ పుర్రే త్రినాథ్ తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించవలసిన బాధ్యత ఎడిటర్స్ అసోసియేషన్ పై ఉందన్నారు.ఎడిటర్స్ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, నూతన కమిటీని మరల ఎన్నుకోవాలని త్రినాథ్ పిలుపునిచ్చారు. మరణించిన పత్రికా సంపాదకుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## ఎస్విపల్లిలో పోషకాహార మాసోత్సవం



**పెడన సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం ఎస్వి పల్లి గ్రామంలో బుధవారం నాడు పోషకాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలో ఈనెల 1వ తేదీ నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి.సూపర్వైజర్ శ్రావణ కుమారి ఈ సందర్భంగా గర్భిణీలు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ పోషకాహారం వల్ల వనగూరే ప్రయోజనాలను వివరించారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల బాలికల ఆరోగ్యం పట్ల అంగన్వాడి కార్యకర్తలతో పాటు తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతినెల సరైన సమయానికి పిల్లల తూకాలు బరువులను సరి చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్కే కమల కుమారి సి హెచ్ ఓ జెన్ని అంగన్వాడీ కార్యకర్తలు బి గ్రేస్ కే సీతమ్మ ఎస్ సునీత ఆశా వర్కర్ అమలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రం

ప్రమాదం జరిగాక స్పందిస్తారా...? -మాదిగ ఐక్యవేదిక



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,శిథిలావస్థలో అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంఅధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసన గా కాలనీవాసులు పిల్లల తల్లిదండ్రులతో కలిసి మాదిగ ఐక్యవేదిక నాయకులు సుజాత నగర్ గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ నగర్లో అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నాడు సందర్శించారు "అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భవనాన్ని పరిశీలించారుఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ, నాడు 1998లో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించారని, అది ఇప్పుడు శిథిలావస్థకు చేరిందని, స్లాపు పైకప్పు పెచ్చుకలు విరిగి పడుతున్నాయని, తక్షణం దీనిపై అధికారులు స్పందించాలని కోరారు.అంగన్వాడికి వచ్చే చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీల కు సిబ్బందికి ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నందున కూలిపోయే స్థితిలో ఉన్న భవనాన్ని నేలమట్టం చేసి నూతన భవనం నిర్మించాలని అన్నారు "అంగనవాడి చుట్టూ నీటి గుంటలో చెత్తాచెదారం నిండి ఉందని, పరిశుభ్రతకు ఆమడ దూరంలో ఈ సెంటర్ ను సాగిస్తున్నారని" త్రాగునీరు చేతి బోరు పంపు పక్కన నీటి గుంట ఏర్పాటు చేయటం మూలంగా ఆ నీరు కలుషితంగా మారిందని అంగన్వాడి రోడ్డుకి దిగువన ఉన్నందున వర్షం వస్తే చాలు రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు పిల్లలు ఉంటున్న రూములలోకి వచ్చి చేరుతుందని ఈ సమస్యల వలన తల్లిదండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించడం లేదని పెచ్చుకలు ఊడిపోతున్న భవనానికి రంగులు వేసి నూతన భవనం వలె చూపించే ఆంతర్యం అధికారులకు ఏంటని ప్రశ్నించారు. చుట్టూ ప్రహరీ లేనందున పశువులు కుక్కలు నివాసం ఉంటున్నాయని కాలయాపన చేయకుండా తక్షణమే అధికారులు స్పందించి అంగన్వాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లేనిపక్షంలో పిల్లల తల్లిదండ్రులతో కలిసి ఉద్యమం చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సంయుక్త కార్యదర్శి సిరిగిరి రవి, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**: నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76 వ విలీనదినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద వారోత్సవాలని అయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులర్పించారు. ఆయన మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లింలను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, బొడ్డు కేశవరావు తాళ్లూరి పాపారావు ధర్మరావు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సహాయ కార్యదర్శి వీర్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నష్టం అంచనాకు కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటన



**కంకిపాడు సెప్టెంబర్ 11 (వార్తా ప్రభ, ప్రతినిధి)**నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందం బుధవారం పెనమలూరు నియోజకవర్గంలో పెనమలూరు మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద నష్టని పరిశీలించారు.తొలుత పెనమలూరు మండలంలోని యనమలకుదురు నుండి బయలుదేరి పెదపులిపాక వస్తు దారిలో దెబ్బతిన్న వరి పంటలను కేంద్ర బృందం పరిశీలించింది. పెదపులిపాకలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, వరదలకు నీట మునిగిన ఇళ్ళు, గృహాపుకరణాలు,రక్షిత మంచినీటి పథకం ట్రాన్స్ఫార్మర్ పరిశీలించారు.చోడవరంలో బొప్పాయి అరటి కంద వంటి దెబ్బతిన్న పంటలు పరిశీలించారు.అనంతరం కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో రైతు సంఘం నాయకులు కేంద్ర బృందాన్ని కలిసి రైతులకు జరిగిన పంట నష్టం వివరించారు.పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కేంద్ర బృందంతో వరద నష్టం తెలియజేశారు.మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మద్దూరులో కేంద్ర బృందాన్ని కలిసి పంట నష్టం వివరించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.కేంద్ర బృందం వెంట జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పర్యటించి నష్టం వివరాలను కేంద్ర బృందానికి తెలియపరిచారు.నష్టం అంచనాకు వచ్చిన కేంద్ర బృందం ప్రతినిధులుఅనిల్ సుబ్రమణియం, సంయుక్త కార్యదర్శి, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ,రాకేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్, కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ,డాక్టర్. ఎస్ వి ఎస్ పి శర్మ, సైంటిస్ట్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్, హైదరాబాద్ సభ్యులు, మండల వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 11(వార్తాప్రభ)**వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక పడకం దగ్గర ఏర్పాటైన భారీ గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి చైర్మెన్ అయిన తర్వాత తొలిసారి రామకృష్ణ స్ట్రీట్ లో పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పి ఎ సి చైర్మన్ కి అధ్యక్షులు జనం పల్లి పురేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు కమిటీ యూత్ కమిటీ మహిళలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారంతో ఇలాంటి పదవులు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకాంతరావు,రామచంద్రరావు, తాండవ కృష్ణ,డాక్టర్ వంశీ,వజ్ర శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేశ్వరరావు,శ్రీధర్, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, చెంగల్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, మహిళలు సునీత, సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, కరుణ,లక్ష్మి,వాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీకి చెందిన వ్యక్తి...

■ ఓసారి కాంగ్రెస్ మరో సారి బిఆర్ఎస్ ■ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని రాజకీయాలు ■ అభివృద్ధి పేరుతో ఊసరవెల్లిలా పార్టీలు మారుస్తున్న గాంధీ ■ ■ పత్రికా సమావేశంలో అరికెపూడి పై ధ్వజమెత్తిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్ పల్లి,సెప్టెంబర్11(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు అభివృద్ధి పేరుతో పార్టీలను మారుస్తూ నమ్ముకున్న నాయకులను,కార్యకర్తలను మోసం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆరోపించారు.వివేకానంద నగర్ డివిజన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ పై నిప్పులు చెరిగారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంతకాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసే కోట్లాది రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మర్చిపోయారని గుర్తు చేశారు. నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను మోసం చేయడంలో గాంధీ పేరు పెట్టుకున్న అరికెపూడి ముందు వరుసలో ఉన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పుకోలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని రంగారావు దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి ద్వారా తాను దేవాలయం కండువా కప్పుకోవడం జరిగిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయమా కండువా కప్పడానికి ఆయన పూజారా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తాను ఏ పార్టీలో లేనని ప్రతిపక్ష హోదాలో ఉన్నానని ఓ పక్క చెబుతూనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందుతూ ఆ పార్టీలో తానులేనని కండువా కప్పుకోలేదని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం వెనుక అంతర్యం ఏమిటని రంగారావు ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులు హైకోర్టులో వేసిన పిల్ కు భయపడి కానీ ప్రతిపక్షంలో ఉన్నానని ఓ మీడియా సమావేశంలో చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.

## భక్తుడిలా మెరిసిన పోలీస్ బాస్!!

■ గణేష్ నిమజ్జన వేడుకల్లో పోలీసు టీం ■ శోభాయాత్రలో మహిళల కోలాటం హైలైట్ ■ పోలీస్ శాఖ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి ■ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** పోలీస్ శాఖ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి అని గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న భక్తులకు, నిర్వాహకులకు సూచించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం రాముండం కమిషనరేటులో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని శోభాయాత్ర ద్వారా వెళ్లి పూర్తి చేశారు పోలీసు టీం. నిమజ్జనం వేడుకలలో చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కోలాట నృత్యాలను ప్రదర్శించారు. నిమజ్జనం సందర్భంగా సిపి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి కమిషనరేట్ పరిధిలోని వివిధ స్వచ్ఛంద సంస్థలలోని చిన్నారులతో కలిసి భోజనం చేశారు. నిత్యం పోలీసు యూనిఫాముతో దర్శనమిచ్చే సీపీ భక్తుడిలా మెరిసేసరికి పోలీస్ బాసును చూసిన పోలీస్ టీం సంబరాల్లో మునిగితేలారు.

## నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం

ముందు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కృష్ణానది వరద ముంపు గ్రామాలలో బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పర్యటించారు. స్థానిక నాయకులు అధికారులతో కలిసి కోటికలపూడి, కేతనకోండ, చిలుకూరు, దాములూరు గ్రామాల్లో పర్యటించారు.ప్రజలతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.గ్రామాల్లో జరుగుతున్న ఎన్యూమరేషన్ పక్రియ ను పరిశీలించారు. అందరికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వార ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులు సందర్శించారు. అంటు వ్యాధుల ప్రజలకుండా చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.పై గ్రామాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. కృష్ణానది కోతకు గురైన ప్రాంతాన్ని, వరద ముంపుకు గురైన పంట పోలాలు ఇళ్ళను అంతర్గత రహదారులను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు దారు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ (రాజా) యంపిడిఓ రామకృష్ణ నాయక్ స్థానిక పార్టీల నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధిత కుటుంబానికి చేయూత - మైత్రీ ఫౌండేషన్

**మచిలీపట్నం సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బైపాస్ రోడ్డు ప్రాంతానికి చెందిన పుట్టి రమేష్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో గత 2 సంవత్సరాలుగా బాధ పడుతూ చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగినప్పటికి తీవ్రమైన అనారోగ్యంతో గత నెలలో మరణించగా చికిత్స సమయంలో వారి కుటుంబం అనేక అప్పులు చేయడంతో ప్రస్తుతం వారి ఇల్లు గడవడం కూడా కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వారు మైత్రీ ఫౌండేషన్ ను సంప్రదించగా తన తల్లి కి రూ. 13,000 చెక్ రూపంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మైత్రీ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె. వేణు కుమార్,గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సెక్రటరీ రాధా కృష్ణ,సభ్యులు కనకరాజు,వక్కంటి రమాదేవి,దీప్తి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188